రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తోలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పాఠకుల్లోకి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తోలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 57 ఎడిటర్ :పెనుగొండ సతీష్ బుధవారం 1 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00






## సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 ఆసియా కప్‌-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు.

2 లో

## ట్యాంక్ బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ



- ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ
- ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన
- హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి



- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, సెప్టెంబర్ 30 : తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,

2 లో





## రహ్మత్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- శంకుస్థాపనలు చేసిన మంత్రి వివేక్


(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : మంత్రి వివేక్ వెంకటస్వామి మంగళవారం హైదరాబాద్ రహమత్ నగర్ లో పర్యటించారు. రహమత్ నగర్ డివిజన్ లో పర్యటించిన మంత్రి పార్టీ శ్రేణులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రహమత్ నగర్ డివిజన్ లోని ఇందిరాగాంధీ నగర్ లో కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. రూ.కోటి 53 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, అజారుద్దీన్, సీఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రహమత్ నగర్ డివిజన్ ఇందిరానగర్ ఫేజ్ 2 లో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

2 లో

## బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయ నను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

- మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేష్ కుమార్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్,సెప్టెంబర్ 30 : బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన వ రా ట నిలబెట్టు కోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు.

2 లో

## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు

- ఆదిత్య వింటేజ్ నిర్మాణాలను అడ్డుకోని సర్కార్
- హైడ్రా తీరును తప్పపట్టిన ఎంపి రఘునందన్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూల గొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో




## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే

2 లో

## సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

- శివారులో భారీగా గంజాయి పట్టివేత
- 6కోట్ల విలువ ఉంటుందని అంచనా

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు.

2 లో



# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

మొదటిపేజీ తరువాయి

ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ÷నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి

అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్‌ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి

పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

మొదటిపేజీ తరువాయి

పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. ఆఅఓ వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డిసిఎంను తనిఖీ చేయగా..ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆఅఓను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

మొదటిపేజీ తరువాయి

సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదన్నారు.గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు.మల్లన్నసాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు.ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు.గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

## - ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
## - తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.



# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

## - తాజాగా మరో రూ.1420 పెరుగుదల
## - లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది.

# సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - ఐబొమ్మకు పోలీసుల ఘాటు హెచ్చరిక
## - పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలితో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది.

# రహ్మత్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి

మంత్రి వివేక్ వెంకటస్వామి. రూ. కోటి 30 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. రహమత్ నగర్ డివిజన్ ప్రతిభా నగర్ లో రూ. 99 లక్షల 50 వేలతో నిర్మించనున్న క్మయునిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. బ్రహ్మశంకర్ నగర్ లో కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్. రూ. కోటి 28 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

మొదటిపేజీ తరువాయి

బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.



## మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

పెద్దపల్లి, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



పెద్దపల్లి, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ఎంపిక అయ్యారు.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని...

కొత్తగూడెం, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అమ్మ దయ తోడైందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీలో దుర్గా మాతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు ఎండీ యూసుఫ్, మహమ్మద్ సాహెరా బేగంల సమక్షంలో ఎమ్మెల్యే కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమని, సాంప్రదాయాలకు అనుగుణంగా పూజలతో పాటు అన్నసంతర్పణ చేయడం మరింత ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సీనియర్ నాయకులు గడ్డం రాజయ్య, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీశ్, అమ్మవారి మండప కమిటీ సభ్యులు ఆరె తేజ, భాను, నరేశ్, మసూద్, లలిత్, హరీష్, నాగార్జున, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచలం వద్ద గోదావరి రెండో ప్రమాద హెచ్చరిక జారీ




భద్రాచలం, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : గోదావరి వరద ఉద్ధృతి భద్రాచలం పరిసరాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈరోజు ఉదయం 3.30 గంటలకు నీటి మట్టం 48 అడుగులకు చేరి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం 11,82,547 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుండగా, నీటి మట్టం 48.80 అడుగులుగా నమోదైంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల ప్రభావంతో వరద ఉధృతి కొనసాగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ముప్పు ఉన్న గ్రామాల్లో అధికారులు పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. గోదావరిలో స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. వరద నీటితో ప్రవహిస్తున్న వంతెనలు, వాగులు, చెరువుల వద్దకు వెళ్లకూడదని ప్రజలను హెచ్చరించారు. సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు:సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం %-% 08743-232444, వరదల కంట్రోల్ రూమ్ %-% 7981219425, జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ %-% 08744-241950, ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం %-% 7995268352 ప్రజలందరూ అధికారుల సూచనలను పాటించి సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు.

## అధికారుల నిర్లక్ష్యానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు...

### - బాధిత కుటుంబానికి ?5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన అసోసియేషన్




హైదరాబాద్, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ నిర్ణయాల వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్‌కు చెందిన సభ్యుడు నరసింహ (37) దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపింది. బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తూ మొత్తం రూ.5 లక్షల సహాయం అందజేసింది.సంఘటన వివరాల్లోకి వెళ్తే%-% మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ (సీడీఎంఏ) ఇటీవల జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్‌పై పన్నులు వసూలు చేయకపోవడంతో, హైద్రాబాద్ అధికారులు నరసింహకు చెందిన నాలుగు హోర్డింగ్స్‌లో ఒకదాన్ని తొలగించారు. మిగతావి కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆర్థికంగా దెబ్బతిన్న నరసింహ స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్‌ను తీసేయాల్సి వచ్చింది. ఈ పరిణామాలతో ఆయన జీవనాధారం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని స్థితికి చేరుకున్నారు. అప్పులు పెరిగి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ ఒత్తిడితో నరసింహ గారికి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. కొన్నిరోజులుగా గుండె దడతో బాధపడుతూ, "ఎం అవుతుందో అర్థం కావట్లేదు" అని కుటుంబ సభ్యులతో తన కష్టాలను పంచుకున్నారు. ఈలోగా రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డకట్టి, సెప్టెంబర్ 18న హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చేరారు. అయితే, చికిత్స పొందుతూ సెప్టెంబర్ 20న ఆయన కన్నుమూశారు.ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్, ఇది ప్రభుత్వ నిర్ణయాల వలన నేరుగా చోటుచేసుకున్న దురదృష్టకర పరిణామమని పేర్కొంది. నరసింహ కుటుంబానికి అండగా నిలుస్తూ, ?4 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా, మరో లక్ష రూపాయలు నగదు రూపంలో అందజేసింది.నరసింహకు భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. వారి భవిష్యత్తుకు కనీస భరోసా కల్పించేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని అసోసియేషన్ స్పష్టం చేసింది.అధికారుల నిర్లక్ష్యం వల్ల చెల్లని నష్టం జరిగిన ఈ సంఘటనపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

## మంజీరా నదిలో దూకి యూట్యూబర్ ఆత్మహత్య

సంగారెడ్డి(ఆకాంక్ష) : సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండలం శివంపేట బ్రిడ్జి వద్ద మంగళవారం మధ్యాహ్నం ఘోర సంఘటన చోటు చేసుకుంది. స్థానిక యువకుడు లోకేశ్ (జోగిపేట, ఇందిరా నగర్ కాలనీ నివాసి) మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు తన కారు శివంపేట బ్రిడ్జి వద్ద ఆపి, భయంకరమైన విధంగా మంజీరా నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటన సమయంలో బ్రిడ్జి వద్ద ఉన్న సీసీటీవీ కెమెరాలు దృశ్యాలను రికార్డ్ చేశాయి. స్థానికులు సంఘటనను గమనించి వెంటనే పోలీసులు సమాచారం అందుకున్న తరువాత ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, లోకేశ్ గత సంవత్సరం నుండి "క్లింకర్" అనే యూట్యూబ్ చానెల్‌ను నిర్వహించేవాడు. ఆత్మహత్యకు కారణాలపై పోలీసులు ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఆత్మహత్య ఘటనపై మరింత సమాచారం సేకరిస్తున్నారని, లోకేశ్ కుటుంబానికి సంబంధిత వివరాలను తెలుసుకుని ఆత్మహత్య వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తామని చెప్పారు. స్థానికులు మరియు అధికారులు ఈ ఘటనపై దిగ్భ్రాంతితో ఉన్నారు, సమాజంలో యౌవన సమస్యలు, మానసిక ఒత్తిడి అంశాలపై మరింత అవగాహన అవసరమని వార్తలో పేర్కొనబడింది.




## సుల్తానాబాద్ మండలం సుద్దాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### - ఇద్దరు యువకుల మృతి

పెద్దపల్లి, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుద్దాల వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదానికి దారి తీసింది. ఎదురెదురుగా వచ్చిన రెండు మోటార్‌సైకిళ్లు ఢీకొనడంతో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కనే తీవ్ర గాయాలతో తల్లడిల్లుతున్న క్షతగాత్రులను స్థానికుల సహకారంతో అత్యవసరంగా సమీప ఆస్పత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో మృతులు సుల్తానాబాద్‌కు చెందిన యువకులు అభి, రాకేశ్‌గా గుర్తించబడ్డారు. ఇద్దరి మృతిచెందిన సమాచారం గ్రామంలో విషాద ఛాయలు ముసిరేలా చేసింది. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం ప్రాంతమంతా కలకలం రేపగా, రోడ్లపై జాగ్రత్తగా ప్రయాణించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## తెలుగుతల్లి ఫ్లైఓవర్' పేరు 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా మార్పు

హైదరాబాద్ సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : నగరంలోని ట్యాంక్‌బండ్ సమీపంలో ఉన్న 'తెలుగుతల్లి ఫ్లైఓవర్' పేరు మారింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిచేలా దీనికి 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా నామకరణం చేశారు. 1997లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఫ్లై ఓవర్‌కి శంఖుస్థాపన చేశారు. సచివాలయం పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్యా ఈ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం సాగింది. 2005లో అప్పటి పురపాలక శాఖ మంత్రి కొనేరు రంగారావు ఈ ఫ్లైఓవర్‌ని ప్రారంభించి ప్రజల వినియోగానికి అంకితం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగుతల్లి ఫ్లైఓవర్ పేరులో మార్పు అవసరముందని చర్చ ప్రారంభమైంది. తాజాగా జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ దీని పేరును 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా మార్చాలని నిర్ణయం తీసుకుంది. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.



## మల్లికార్జున మహిళా సమైక్య భవనానికి అడ్డంగా విరిగిన చెట్టు

ఓదెల,సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో మహిళా మల్లికార్జున సమైక్య భవనానికి రోడ్డు మధ్యలో పెద్దచెట్టు విరిగిన ఘటన చోటు చేసుకుంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.మహిళా సంఘం భవనానికి దారిని సరిచేయాలని, చెట్టును వెంటనే తీసివేయాలని పలువురు కోరుతున్నారు. వర్షాలు పడితే రోడ్డు పూర్తిగా బురద మయం కావడం వల్ల రెండు%-%మూడు రోజులు ప్రజలకు, ముఖ్యంగా మీటింగ్‌కి రావలసిన మహిళలకు అసౌకర్యం ఏర్పడుతుందని ఏపియం సంపత్ తెలిపారు. అధికారులు సమస్యను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభ్యర్థించారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

## - స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలోహాఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.హారెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడత ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పౌలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయెూ లేదో చెక్ చేయాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి-పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు.

డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,లి స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు.గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ %డ% పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టి ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో %ూజూ% రవేష్, కృష్ణ రెవెన్యూహాడివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవలందించిన అధికారుల కృషికి మరువలేనిది



గోదావరిఖని 30 సెప్టెంబర్(ఆకాంక్ష) : రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు అధికారులను గౌరవిస్తూ ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు %-% ఆర్. శ్రీహరి ఆర్ఎస్ఐ, బి. భాస్కర్ ఏఎస్ఐ, కె. రమేష్ ఆర్ఎస్ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లను కుటుంబ సభ్యులతో పాటు శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థలో కీలకంగా విధులు నిర్వర్తించి సమాజానికి సేవలందించిన అధికారుల కృషికి తగిన గౌరవం చెల్లించబడినందుకు ఆనందం వ్యక్తపరిచారు. "ప్రమాదకర పరిస్థితులలోనూ, సంఘవిద్రోహశక్తుల ఎదుర్కొని, శాంతి పరిరక్షణలో కీలకపాత్ర పోషించినందుకు మీకు అభినందనలు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించండి" అని సూచించారు.పోలీసు విధులు సక్రమంగా కొనసాగడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో అవసరమని, అలాగే అవసరమైతే కమీషనరేట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, మల్లేశం, సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవీ విరమణ అధికారుల కుటుంబ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం, పదవీ విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో వారి నివాసానికి తేజస్విగా వదిలివేశారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ సేవలు అందించిన అధికారుల కృషి, సమర్ధత, మరియు నిబద్ధతకు ఈ ఘనసత్కారం సాక్ష్యంగా నిలిచింది.

# యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

## - కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ మాజీ విప్





యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : రాజకీయ వలయాల్లో సాధారణంగా ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి మారడం ఒక సాధారణ ఘటనగా ఉంటే, అధికార పార్టీ నుండి ప్రతిపక్ష పార్టీలో చేరడం రాజకీయ చర్చలకు కారణమవుతుంది. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి.ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రవి గౌడ్, మాజీ సర్పంచ్ రజిని, అలాగే కాంగ్రెస్ నాయకులు చిలుకు రేణుక, దిలుకు వెంకటేశ్, నిరోకా, పుట్టల స్వామి, గణేశ్, బాలరాజు, అంజయ్య, పెండ్యాల ప్రకృతిరాజు ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు సుమారు 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా బీఎంఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మరియు ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేంద్రరెడ్డి గులాబీ కండువాలతో వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని కాంగ్రెస్ నాయకులు బీఎంఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని తెలిపారు.యాదగిరిగుట్టలో జరిగిన ఈ ఘన చేరికలు స్థానిక రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఘనంగా కార్మిక నేత కుమారస్వామి 34వ వర్ధంతి వేడుకలు



గోదావరిఖని. సెప్టెంబర్ 30(ఆకాంక్ష) : గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 8వ కాలనీ జిఎం ఆఫీస్ స్తూపం వద్ద విప్లవ కార్మిక నేత కామ్రేడ్ కుమారస్వామి 34వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఐ.కృష్ణ జెండా ఆవిష్కరించి, కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న, రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ... 1991లో అరాచక శక్తులు కుట్రపూర్వకంగా కుమారస్వామిని హత్య చేయడం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. బొగ్గు గని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడిన నిజమైన కమ్యూనిస్టు నేతగా ఆయన పేరుగాంచారని గుర్తుచేశారు. సింగరేణిలో కార్మికులను యాజమాన్యం కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకంగా కుమారస్వామి నిరంతర పోరాటాలు నడిపారని, వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ఉద్యమాలకే అంకితమయ్యారని ప్రసంగకర్తలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రైవేటీకరణ వేగంగా విస్తరిస్తుండగా, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కోడలుగా కుదించి కార్మికులను కార్పొరేట్ వర్గాల బానిసలుగా మార్చుతోందని తీవ్రంగా విమర్శించారు.ఇలాంటి సమయంలో కుమారస్వామి వంటి నాయకుల ఆలోచనలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని వారు స్పష్టం చేశారు. అమరుడైన కుమారస్వామి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే నిజమైన నివాళి అని కార్మిక సంఘ నేతలు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, నాయకులు ఐ.రాజేశం, ఎడ్ల రవికుమార్, డీ.బుచ్చమ్మ, బండ పద్మ, వి.రాజనర్సు, కే.శారద, లింగయ్య, పి.రమేష్, కోరే మల్లేష్, శాంతమ్మ, టి.పద్మ, ప్రేమ్ కుమార్, ఎస్.లలిత, కే.వెంకటమ్మ, జే.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజుతో భవిష్యత్తు రాజకీయాలపై చర్చ



గోదావరిఖని(ఆకాంక్ష ) : రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగునూరి దంపతులు ఆయనను శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు.వారి నివాసంలో జరిగిన సమావేశంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ నేతలతో చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు గౌరవపూర్వకంగా చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగడానికి పాలకులపై తమవంతుగా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.హరీష్ రెడ్డి అన్నారు, "పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవే ప్రధాన లక్ష్యం కావాలని ప్రతి రాజకీయ నాయకుడు గుర్తించాలి. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాలకులు తక్షణమే దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టీబీజీకెఎస్ కార్మిక నేతలు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతుల పంపిణీ





ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి మండలం పొత్కపల్లి జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించిన బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భారత యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్ వంటి విభిన్న క్రీడలు నిర్వహించబడ్డాయి.ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఉత్సాహ భరిత ప్రదర్శనతో క్రీడా ప్రణాళికను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల వాతావరణం మొత్తం క్రీడా ఉత్సాహంతో నిండిపోయింది. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ గుజ్జుల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం మరియు పట్టుదల పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని గుర్తుచేశారు. స్థానిక ఎస్సై దీకొండ రమేష్ యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.అనంతరం, అన్ని క్రీడలలో విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బ్లాక్ లెవల్ మెంబర్ మహేష్, వ్యాయమ ఉపాధ్యాయులు వేల్పుల హరికృష్ణ, కోతిరెడ్డి రాజేంద్రరెడ్డి, కోతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ప్రకారం, ఈ క్రీడా కార్యక్రమాలు ఆరోగ్యకరమైన పోటీ మానసికతను, సామూహిక దృఢత్వాన్ని పెంపొందించడంలో ఆదర్శనీయంగా ఉంటాయి.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి తుచ తప్పకుండా పాటించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### - రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



కరీంనగర్, **(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 30 : ఎన్నికల ప్రవర్తన నియమావళి తుచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు (సర్పంచ్, వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు. మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (6మండలాలు) ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకరపట్నం, వీణవంక, వి సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (9 మండలాలు) చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నాలుగో విడతలో హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్నిమండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, సిపిఐ, ఏఐఎంఐఎం, టిడిపి,బి.ఎస్.పి ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



కరీంనగర్,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 30 : రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఎన్నికల కోడ్ అమలు, ఏర్పాట్లు:** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీపీ తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. ఎలక్షన్ సెల్ ఏర్పాటు: వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికారులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు. అంతర్-జిల్లా చెక్ పోస్టులు: అతి త్వరలో 6 అంతర్-జిల్లా చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బైండ్ ఓవర్: గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు.

**నగదు పరిమితి:** సరైన ఆధారాలు లేకుండా ?50,000 కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.

**దసరా, దుర్గా దేవి నిమజ్జనం బందోబస్తు:**

రానున్న దసరా పండుగ సందర్భంగా కమీషనరేట్ వ్యాప్తంగా రామ్ లీలా మైదానాలు మరియు దేవి నిమజ్జనం కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, రాజకీయ అల్లర్లు జరగకుండా నివారించడానికి అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.





# టిఆర్ఎస్ నాయకుడిని అర్ధరాత్రి అరెస్టు చేసిన కాటారం సిఐని సస్పెండ్ చేయాలి

### - పోలీసులు అంటే ప్రజలకు రక్షణగా ఉండాలి - పోలీసులపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి, **(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 30 : కాటారం మండల టిఆర్ఎస్ ఇన్చార్జి నాయకుడు జోడు శ్రీనివాస్‌ను అర్ధరాత్రి అరెస్టు చేసిన కాటారం సిఐని సస్పెండ్ చేయాలని మంథని నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి శ్రీనివాస్ నివాసానికి మత్తులో వెళ్లిన కాటారం సిఐ నాగార్జున రావు తమ నాయకుడిని అరెస్టు చేశాడని ఆయన తీవ్రంగా ఆరోపించారు. జోడు శ్రీనివాస్ అరెస్ట్ పట్ల పుట్ట మధూకర్ పోలీసులపై నిప్పులు చెరిగాడు. పోలీసులు అంటే ప్రజలకు రక్షణగా ఉండాలని, కానీ కాటారం సిఐ స్థానిక మంత్రి, మంత్రి సోదరుని మాటలు విని అక్రమ అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నాడని తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మధూకర్ నివాళులర్పించారు. అనంతరం మధూకర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మధూకర్ స్థానిక పారిశుధ్య కార్మికుడు మంతెన వెంకటి పాదాలను కడిగి శాలువతో సన్మానించాడు. పారిశుద్ధ్య కార్మికుడు పారిశుద్ధ నిర్వహణను తన బాధ్యతగా తీసుకుని ఖాకీ డ్రెస్ వేసుకొని ప్రజలకు ఎంతో సేవలు చేస్తాడని మాజీ ఎమ్మెల్యే కొనియాదాడు. అదే ఖాకీ డ్రెస్ వేసుకున్న ఆటో కార్మికు డైతే ఆటోలో ఎవరైనా పర్సు, ఇతర వస్తువులు మరిచిపోతే తన మానవత్వం చాటి ఇంటికి తీసుకు వచ్చి అందిస్తాడని ఆయన పొగిడారు. అదే డ్రెస్ వేసుకున్న పోలీసులు మాత్రం కాంగ్రెస్ పార్టీకే పనిచేస్తున్నట్లు అర్థమవుతున్నదని మధూకర్ విమర్శించాడు. కేవలం మంథని నియోజకవర్గంలోనే మంత్రి అండగా ఉన్నాడని లా అండ్ ఆర్డర్ మర్చిపోయి అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జోడు శ్రీనివాస్ అరెస్ట్ సంఘటనపై జిల్లా ఎస్పీ బాధ్యత తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు మెప్పుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన చెప్పారు. కాటారం వెంటనే సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని మధూకర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధూకర్ వెంట మండల ఇన్చార్జి అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, జిల్లా యువ నాయకుడు జక్కు రాకేష్, డివిజన్ ఎస్సీ సెల్ నాయకులు పంతకాని సడవలి, మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు, జక్కు శ్రావణ్, రామిళ్ళ కిరణ్, రామిల్ల రాకేష్, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం

హైదరాబాద్, **(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్30 :హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది.

ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

### - మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి

హైదరాబాద్, **(ఆకాంక్ష న్యూస్)**సెప్టెంబర్ 30 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.




# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ

### - పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం
### - పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

కరీంనగర్, **(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 30 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హెూదాల్లో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సిఎస్‌బిలో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసు కోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్(సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ రవాణా చేస్తున్న 205 కిలోల గంజాయి స్వాదీనం-నిందితుడి అరెస్ట్

భద్రాద్రి-కొత్తగూడెం, సెప్టెంబర్ 30 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో అక్రమ రవాణా చేస్తున్న దాదాపు 205 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకుని నిందితున్ని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు నుండి హర్యానాకు కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో పకడ్బందీ వ్యూహంతో ఈ గంజాయిని పట్టుకున్నారు. ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం దగ్గర వాహన తనిఖీ చేస్తూ, హెచ్ఆర్ 33బి 6330 కారులో అక్రమ రవాణా చేస్తున్న 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు రవాణా చేస్తున్న నలుగురు నిందితులలో ఒక నిందితున్ని పట్టు కున్నారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టుకోవడం జరిగిందని మంగళవారం పాల్వంచ సీఐ సతీష్ వివరాలను వెల్లడించారు. పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆయన చెప్పారు. కాగా నిందితుని నుండి రూ. 1,02,46,500 విలువ గల 204.930 కిలోల గంజాయితో పాటు ఒక మారుతీ కారు, ఒక సెల్ ఫోన్ స్వాదీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమ రావాణాలో హర్యానా రాష్ట్రం కురుక్షేత్రకు చెందిన కార్ డ్రైవర్ సంజీవ్ కుమార్ ను పట్టుకోగా, మిగతా ముగ్గురు నిందితులైన ప్రిన్స్ కుమార్, ప్రధాన్ కారా, లఖన్ హంతాల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# నిస్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ హరిత - స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ



రాజన్న సిరిసిల్ల,**(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 30 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతం గా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారు లు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు.

# ఆరోగ్యం

## ఇడ్లీ, దోశ,పూరీ అక్కర్లేదు..ఉదయం గుప్పెడు శెనగలతో ఆరోగ్యానికి తిరుగులేని బలం!



ప్రస్తుతం దాదాపు అందరిలో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ముఖ్యంగా కరోనా తర్వాత నుంచే ఆరోగ్యంపై అటెన్షన్ అందరిలో వచ్చిందనే చెప్పాలి. అయితే ఆరోగ్యకరమైన జీవితం కోసం ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవడం తప్పనిసరి. ఏది పడితే అది తిని ఇది కూడా ఆరోగ్యకరమైనదే అని చాలామంది అనుకుంటారు..అయితే అది భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య పరిణామాలకు కారణమవుతుంది. సాధారణంగా మన తెలుగు ప్రజలు పొద్దున్నే ఇడ్లీ,దోశ, పూరీ,వడ,బోండా వంటివి ఎక్కువగా తింటుంటారు. అయితే వీటిన్నింటిన్ని వదిలి పొద్దున్నే గుప్పెడు నానబెట్టిన శెనగలు తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడు మేలు జరుగుతుంది. ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, విటమిన్లు,మనరల్స్ పుష్కలంగా ఉండే శెనగలు మీ శరీరాన్ని శక్తివంతం చేయడమే కాకుండా అనేక వ్యాధుల నుండి కూడా కాపాడుతుంది. బలమైన జీర్ణవ్యవస్థ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో జీర్ణ సంబంధిత సమస్యలు చాలా కామన్ అయిపోయింది. అయితే నానబెట్టిన శెనగలు దీనికి చక్కటి పరిష్కారం చూపుతుంది. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పేగు కదలికలను సులభతరం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం సక్రమంగా జీర్ణం కావడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి,ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం లేదా షుగర్ అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని వేధిస్తున్న ఒక తీవ్రమైన సమస్య. నానబెట్టిన శనగపప్పు బ్లడ్ లో షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది. దీనిలో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. తద్వారా చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. బరువు తగ్గడంలో సాయం నానబెట్టిన శనగలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల మీరు తరచుగా తినాలనే కోరికను నియంత్రించవచ్చు, అదనపు కేలరీలు తీసుకోకుండా ఉండవచ్చు. రోగనిరోధక శక్తి బలమైన రోగనిరోధక శక్తి మనల్ని అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. నానబెట్టిన శనగలలో ఐరన్, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన మినరల్స్, విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్లు,వ్యాధులతో సమర్థవంతంగా పోరాడగలదు.

గుండె ఆరోగ్యం నానబెట్టిన శనగలు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ లో ఉండటం వల్ల గుండెపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. చర్మం,జుట్టుకు మెరుపు ఆరోగ్యకరమైన చర్మం, మెరిసే జుట్టు కావాలని అందరూ కోరుకుంటారు. నానబెట్టిన శనగపప్పులో ఉండే ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు మీ చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి. అంతేకాకుండా ఇది జుట్టు మూలాలను బలోపేతం చేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. నానబెట్టిన శనగపప్పును ఎలా తీసుకోవాలి? రాత్రిపూట ఒక కప్పు శనగపప్పును శుభ్రమైన నీటిలో నానబెట్టండి. ఉదయం లేచిన తర్వాత వాటిని బాగా కడిగి ఖాళీ కడుపుతో తినండి. మీ రుచికి అనుగుణంగా కొద్దిగా ఉప్పు, అల్లం ముక్కలు లేదా కావాలనుకుంటే తేనెను కూడా కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## తెలుగు వంటలు

## వేల డాలర్లు పెట్టి కోట్ల మంది కొనే దుబాయ్ ఫేమస్ 'కునాఫా చాక్లెట్'.. ఈ ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి

చాక్లెట్ అంటే ఇష్టపడనివాళ్లు ఎవరుంటారు చెప్పండి. అందులోనూ ఫారిన్ చాక్లెట్స్ అంటే ఎగబడి తింటుంటారు కొందరు. అయితే దుబాయ్ ఫేమస్ అయిన కునాఫా చాక్లెట్ ని మీరెప్పుడైనా తిన్నారా? ఓ సారి తప్పక టేస్ట్ చేయాల్సిన చాక్లెట్ ఇది. చాలా చాలా టేస్టీగా ఉంటుంది. దుబాయ్ లోనే కాకుండా చాలా మిడిల్ ఈస్ట్ దేశాల్లో కూడా ఈ చాక్లెట్ ఫేమస్. వేల డాలర్లు పెట్టి ఈ చాక్లెట్ ను కొంటారు. ఈ ఖరీదైన చాక్లెట్ ను మీ ఇంట్లోనే మీరు సులభంగా తయారుచేసుకోవచ్చు. అదెలాగో ఇక్కడ చూడండి.

కునాఫా చాక్లెట్ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఆయిల్ బేస్ట్ గ్రీన్ కలర్ -ఆయిల్ బేస్ట్ ఎల్లో కలర్ -వైట్ చాక్లెట్ -చాక్లెట్ మౌల్ఢ్స్ -పిస్తా -నువ్వులు -ఆయిల్ -పాలు -చక్కెర -ఉప్పు -డార్క్ చాక్లెట్ కాంపౌండ్ -వైట్ చాక్లెట్ కాంపౌండ్ -వెన్నిలా ఎసెన్స్ -కునాఫా స్పెషల్ సేమియా.

కునాఫా చాక్లెట్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద ఓ గిన్నెలో పెట్టి అందులో కొన్ని నీళ్లు పోయాలి. ఈ గిన్నె మీదనే ఓ బౌల్ పెట్టి అందులో 2-3 టేబుల్ స్పూన్ల సన్నగా తరగుక్కున్న వైట్ చాక్లెట్ వేసి కరిగించాలి. -కరిగించిన వైట్ చాక్లెట్ మిశ్రమాన్ని రెండు గిన్నెల్లోకి సగం సగంగా తీసుకోండి. ఒక గిన్నెలోని చాక్లెట్ మిశ్రమంలో ఆయిల్ బేస్ట్ గ్రీన్ కలర్..ఇంకో గిన్నెలో ఆయిల్ బేస్డ్ పసుపు కలర్ వేసుకొని కలపాలి. -తర్వాత చాక్లెట్ మౌల్ఢ్స్ తీసుకొని అందులో కలిపి ఉంచిన ఈ పసుపు, గ్రీన్ కలర్ మిశ్రమాన్ని చల్లినట్లుగా వేసి 10 నిమిషాలు ఫ్రిడ్జ్ లో పెట్టయాలి.

-ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 50 గ్రాముల పిస్తా వేసి తక్కువమంట మీద లైట్ గా దోరగా వేయించి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద ఉన్న పాన్ లోనే నీళ్లు వేడి చేసి ఇందులో వేయించిన పిస్తా వేసి 2-3 నిమిషాలు ఉడికించుకోవాలి. తర్వాత ఈ పిస్తాని ఈ నీళ్లలో వేసి కొంచెం బాయిల్ అయ్యాక స్టవ్ మీదనుంచి దించేయాలి.



-ఇప్పుడు పిస్తాని చల్లటి నీళ్లలో వేసి పిస్తా పైన ఉండే తొక్కను తీసేయాలి.

-తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నువ్వులు వేసి దోరగా చిటపటలాడేదాకా వేయించిన తర్వాత దీనిని మిక్సీ గిన్నెలో వేసి,ఇందులోనే చిటికెడు ఉప్పు, 2 టేబుల్ స్పూన్ల చక్కెర వేసి మెత్తగా ఫైన్ గా గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత ఇందులోనే తొక్క తీసేసి పక్కన ఉంచిన పిస్తా, కొద్దిగా ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల కాచి చల్లార్చిన పాలు, 1 టేబుల్ స్పూన్ వెన్నిలా ఎసెన్స్ వేసి వీలైనంత మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నెయ్యి, 50 గ్రాముల కునాఫా స్పెషల్ సేమియాని క్రష్ చేసి వెయ్యాలి. చిన్న మంట మీద గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేదాకా వేయించి పక్కనపెట్టి చల్లారనివ్వాలి. -తర్వాత ఓ బౌల్ గ్రైండ్ చేసిన పిస్తా మిశ్రమాన్ని,వేయించిన సేమియాని వేసి బాగా కలపాలి. -తర్వాత స్టవ్ మీద ఓ గిన్నెలో వాటర్ పోసి ఈ గిన్నె మీద మరో బౌల్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల తరగిన డార్క్ చాక్లెట్ కాంపౌండ్, 2 టేబుల్ స్పూన్ల వైట్ చాక్లెట్ కాంపౌండ్ వేసి కరిగించాలి. తర్వాత దీనిని ముందుగా ఫ్రిడ్జ్ లో ఉంచిన చాక్లెట్ మౌల్స్ లో గ్యాప్స్ లేకుండా ఓ లేయర్ గా పర్చుకోవాలి. -తర్వాత ఈ చాక్లెట్ మౌల్ఢ్స్ ని ఫ్రిడ్జ్ లో 10 నిమిషాలు పెట్టాలి. -తర్వాత దానిని బయటకు తీసి అందులో కలిపి ఉంచిన పిస్తా,సేమియా పేస్ట్ ని వేసి,దీని చుట్టూ.. పైన కరిగించిన చాక్లెట్ మిశ్రమాన్ని వేసుకోవాలి. చాక్లెట్ మిశ్రమంతో చాక్లెట్ మౌల్డ్ ని కవర్ చేయాలి. దీనిని అరగంట సేపు ఫ్రిడ్జ్ లో పెట్టుకోవాలి. తర్వాత బయటకు తీసి చాక్టెట్ మౌల్డ్ లో నుంచి నెమ్మదిగా చాక్లెట్ ను బయటకు తీయాలి. అంతే దుబాయ్ ఫేమస్ కునాఫా చాక్లెట్ రెడీ.

## పచ్చి కొబ్బరితో కారం పొడి..ఇలా చేశారంటే అన్నం,టిఫిన్స్ లోకి అదరహో అంతే



పచ్చి కొబ్బరి కారం దక్షిణ భారతదేశంలో చాలా పాపులర్. ఈ కారం అన్నం, ఇడ్లీ, దోశ, ఇతర టిఫిన్స్ లో సైడ్ డిష్ లేదా చట్నీగా ఉపయోగించబడుతుంది. దీని తయారీ కూడా చాలా ఈజీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఇందులో ఉపయోగించే ప్రతి పదార్థం దాని సొంత ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటుంది. దీని రుచి ప్రత్యేకంగా అద్భుతంగా ఉంటుంది. మీ ఇంట్లోనే ఈజీగా పచ్చి కొబ్బరితో కారం పొడి ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

పచ్చి కొబ్బరి కారం తయారీకి కావలసిన పదార్థాలు -జీలకర్ర - 1/2 టీ స్పూన్ -మినపప్పు - 1 టేబుల్ స్పూన్ -వెల్లుల్లి రెబ్బలు - 4-5 -కరివేపాకు - 1 రెబ్బ -ఎండు మిరపకాయలు - 8-10 -పచ్చి కొబ్బరి తురుము - 1 కప్పు -శనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు -ధనియాలు - 1 టీ స్పూన్ -చింతపండు - చిన్న ముక్క -ఉప్పు - రుచికి తగినంత -నూనె - 2 టేబుల్ స్పూన్లు.

కొబ్బరి కారం తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద ఒక బాండీ పెట్టి అందులో ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత శనగపప్పు, మినపప్పు వేసి అవి గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత ధనియాలు,జీలకర్ర వేసి కొద్దిగా వేయించాలి. -ఇప్పుడు అందులో ఎండు మిరపకాయలు వేసి అవి కొద్దిగా కారం వాసన వచ్చే వరకు వేయించాలి. మీరు మీ రుచికి తగినట్లుగా ఎండు మిరపకాయల సంఖ్యను పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. -తర్వాత అందులో వెల్లుల్లి రెబ్బలు,కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. వెల్లుల్లి కొద్దిగా వేగాక మంచి సువాసన వస్తుంది. -చివరగా పచ్చి కొబ్బరి తురుము వేసి అది వేడి అయ్యే వరకు వేయించాలి. ఎక్కువ వేయిస్తే కొబ్బరిలోని తేమ తగ్గి కారం పొడిలా తయారవుతుంది. కాబట్టి కొద్దిగా వేడి చేస్తే సరిపోతుంది.

-స్టవ్ ఆఫ్ చేసి ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని మిక్సీ గిన్నెలో వేయాలి. ఇందులోనే చింతపండు, రుచికి తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు కూడా కలుపుకోవచ్చు కానీ సాధారణంగా పచ్చి కొబ్బరిలో ఉండే తేమ సరిపోతుంది. -గ్రైండ్ చేసిన కారాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఈ కారాన్ని నిల్వ చేసుకోవడానికి ఒక గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో ఉంచితే కొన్ని రోజుల వరకు ఫ్రెష్ గా ఉంటుంది.

## మామిడికాయ మునక్కాడ సాంబార్..




మామడికాయ మునక్కాడ సాంబార్ తయారీకి కావలసిన పదార్థాలు -మునక్కా యలు - 2 -ఉల్లిపాయ - 1 -మామిడికాయ - 1 -నూనె - తగినంత -ఉప్పు - తగినంత -కొత్తిమీర - కొద్దిగా -కంది పప్పు - 1 కప్పు -టమాటో - 1 - పచ్చిమిర్చి - 2-3 -కరివేపాకు - 2 రెమ్మలు - ఆవాలు - 1 టీస్పూన్ -మెంతులు - 1/4 టీస్పూన్ -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ఎండు మిర్చి - 2 - ఇంగువ - చిటికెడు -పసుపు - 1/2 టీస్పూన్ -సాంబార్ పొడి - 2 టేబుల్ స్పూన్లు తయారీ విధానం - ముందుగా కంది పప్పును శుభ్రంగా కడిగి తగినంత నీరు పోసి కుక్కర్‌లో లేదా గిన్నెలో మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు మెత్తగా ఉడికిన తర్వాత పప్పు గుత్తితో బాగా మెదుపుకోవాలి. -ఇప్పుడు మామిడికాయను చెక్కు తీసి మీడియం ముక్కలుగా కట్ చేసుకోండి. మునక్కాయలను కూడా శుభ్రంగా కడిగి సుమారు 2 అంగుళాల పొడవు ముక్కలుగా కట్ చేసుకోండి. ఉల్లిపాయను చిన్నగా తరుగుకోండి. టమాటోను కూడా చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. పచ్చిమిర్చిని మధ్యకు చీలికలుగా చేసుకోండి. -తర్వాత ఒక పెద్ద గిన్నె లేదా పాన్ లో ఆయిల్ వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు వేసి చిటపటలాడనివ్వండి. తర్వాత మెంతులు, జీలకర్ర వేసి కొద్దిగా వేయించండి. ఎండు మిర్చి,ఇంగువ కూడా వేసి ఒక నిమిషం వేయించండి. -ఇప్పుడు తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి లేత గోధుమ రంగు వచ్చే వరకు వేయించండి. ఉల్లిపాయలు వేగిన తర్వాత తరిగిన టమాటో ముక్కలు, చీలికలుగా చేసుకున్న పచ్చిమిర్చి వేసి టమాటోలు మెత్తగా అయ్యే వరకు ఉడికించండి. టమాటోలు త్వరగా ఉడకడానికి కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. -టమాటోలు మెత్తగా ఉడికిన తర్వాత కట్ చేసుకున్న మునక్కాయ ముక్కలు, కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేయించండి. తర్వాత పసుపు పొడి, సాంబార్ పొడి వేసి బాగా కలపండి. మసాలాలు కూరగాయలకు బాగా పట్టేలా కొద్దిసేపు వేయించండి. -ఇప్పుడు మెదిపి పెట్టుకున్న కంది పప్పును ఈ మిశ్రమంలో వేసి బాగా కలపండి. అవసరమైనంత నీరు పోసి సాంబార్ చిక్కదనాన్ని సర్దుబాటు చేసుకోండి. మరీ పల్చగా లేదా మరీ చిక్కగా కాకుండా చూసుకోండి. -సాంబార్ కొద్దిగా ఉడుకుతున్నప్పుడు కట్ చేసుకున్న మామిడికాయ ముక్కలు వేయండి.

# సినిమా న్యూస్



## కోలీవుడ్ స్టార్ కిడ్స్ డేరింగ్ స్టెప్.. టీనేజ్ లోనే ఇంత సాహసమా?





ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది తమ టాలెంట్ ను ప్రూవ్ చేసుకుంటూ ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సినిమా రంగంలో సత్తా చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల మరాఠీ చైల్డ్ ఆర్టిస్ట్ త్రిష తోషర్ నాలుగేళ్ల వయసులోనే ఏకంగా నేషనల్ అవార్డు అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. అలా ఇప్పుడు ఇండస్ట్రీతో సంబంధం లేని పిల్లలే కాదు సినీ సెలబ్రిటీల పిల్లలు కూడా సత్తా చాటే ప్రయత్నం చేస్తూ.. అందులో భాగంగానే డేరింగ్ స్టెప్ తీసుకుంటున్నారు. ఉదాహరణకు బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ‘ ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్’ వెబ్ సిరీస్ చేసి భారీ సక్సెస్ అయ్యారు. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ కిడ్స్ వంతు వచ్చింది. వారిలో ప్రధమంగా చెప్పుకోవాల్సింది వరలక్ష్మి శరత్ కుమార్. ప్రముఖ సినీ నటుడు శరత్ కుమార్ కూతురుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. మొదట హీరోయిన్ గానే తన కెరీర్ ను ఆరంభించింది. కానీ సక్సెస్ కాలేదు. దాంతో టాలీవుడ్లోకి విలన్ గా ఎంట్రీ ఇచ్చి సత్తా చాటింది. ముఖ్యంగా ఎంతో స్టార్ హీరోలకు పోటీగా నటించి భారీ సక్సెస్ ను అందుకుంది. టాలీవుడ్ లో రమ్యకృష్ణ తర్వాత లేడీ విలన్ గా అంతటి స్థానాన్ని దక్కించుకుంది వరలక్ష్మి శరత్ కుమార్. అంతేకాదు పలు చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలు కూడా పోషించింది. ఇప్పుడు ఈమె మరో డేరింగ్ స్టెప్ తీసుకుంది.తాజాగా “దోష డైరీస్” అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి.. ‘సరస్వతి’ అనే ఒక చిత్రాన్ని అనౌన్స్ చేసింది. ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో తెరకెక్కుతోంది. ఇలా వరలక్ష్మి శరత్ కుమార్ 40 సంవత్సరాల వయసులో నిర్మాతగా యూటర్న్ తీసుకోవడం ఒక ఎత్తైతే.. ఇక్కడ టీనేజ్ లోనే సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధం అయిపోయింది మరో స్టార్ కిడ్. ఆమె ఎవరో కాదు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కూతురు దియా . అటు సూర్య ఇటు జ్యోతిక ఇద్దరు ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్లుగా, నిర్మాతలుగా చలామణి అవుతుంటే దియా మాత్రం వీరికి భిన్నంగా డైరెక్టర్గా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె ‘లీడింగ్ లైట్’ అనే డాక్యుమెంటరీ ఫిలిం తీసింది. 2%ఇ% ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సూర్య , జ్యోతిక నిర్మించారు. ముఖ్యంగా ఈ సినిమా ఆస్కార్ ఎంట్రీ కోసం అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో రీజెన్స్ థియేటర్లలో ప్రదర్శితం అవుతుంది . ఒకవేళ ఈ సినిమా గనుక ఆస్కార్ ఎంట్రీ పొందగలిగితే సూర్య కూతురు దియా డైరెక్టర్ గా సెన్సేషన్ క్రియేట్ చేసినట్లే అని చెప్పవచ్చు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సూర్య కూతురు దియా వయసు కేవలం 17 సంవత్సరాల మాత్రమే కావడం గమనార్హం.

## చిరుపై కామెంట్స్.. బాలయ్యపై పూనమ్ కౌర్ ట్వీట్ వైరల్



నటి పూనమ్ కౌర్ గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు వరుస తెలుగు చిత్రాలతో బిజీగా ఉన్న అమ్మడు.. తన నటనతో అందరినీ అలరించింది. మాయాజాలం సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన పూనమ్.. ఆ తర్వాత ఒక విచిత్రం, శౌర్యం, వినాయకుడు, నాగవల్లి, గగనం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. సౌత్ లోని మిగతా భాషల్లో నటించి పూనమ్.. కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో ట్వీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఆమె ఏ ట్వీట్ చేసినా, పోస్ట్ పెట్టినా క్షణాల్లో వైరల్ అవ్వడం ఖాయం. తాజాగా స్టార్ హీరో నందమూరి బాలకృష్ణపై పూనమ్ ట్వీట్ చేసింది. ప్రస్తుతం నెట్టింట ఫుల్ వైరల్ అవుతూ.. కొత్త చర్చలకు కూడా దారితీసింది. “బాలయ్య చిన్న పిల్లాడిలా ఎనర్జీతో ఉంటారని నేను ఎప్పుడూ చెబుతా. దేవుడు కొందరు వ్యక్తులను ప్రత్యేక ఉద్దేశంతో సృష్టిస్తారు. అది సరైన సమయం వచ్చినప్పుడు వెలుగులోకి వస్తుంది” అంటూ గతంలో బాలకృష్ణ కోసం చేసిన పోస్ట్ ను ఇప్పుడు రీ పోస్ట్ చేసింది. అందులో ఓ వీడియో కూడా ఉంది. గతంలో ఓ వేడుకలో సమరసింహారెడ్డి సినిమాలోని నందమూరి నాయకా.. అందమైన కానుకా.. ముందరుంది చూసుకోరా.. సాంగ్ కు పూనమ్ కౌర్ డ్యాన్స్ చేసింది. ఆ సమయంలో బాలయ్య కేరింతలు కొడతారు. ఆ వీడియోను గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన ట్వీట్ చేసింది పూనమ్ కౌర్. ఆ సమయంలో బాలయ్యపై పొగడ్తల వర్షం కురిపించింది. బాలయ్య మహా వృక్షం లాంటి వారని, అది అందరికీ నీడనిస్తుంటుందని చెప్పిన పూనమ్.. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఎనర్జీతో కనిపిస్తారని తెలిపారు. అది ఆయనకు భగవంతుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదమేమని పేర్కొంది. దీంతో పూనమ్ కౌర్ ట్వీట్ పై నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. అయితే ఇటీవల ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఎలాంటి చర్చకు దారితీశాయో తెలిసిందే. దీంతో చిరంజీవి కాస్త ఘాటుగానే స్పందించారు. ఇటీవల బాలయ్య కామెంట్స్ ను రికార్డుల నుంచి కూడా తొలగించారు.కానీఆఅంశం సినీ వర్గాల్లో ఇప్పటికే చర్చనీయాంశంగానే ఉంది. ఇదే సమయంలో పూనమ్ పోస్ట్ పెట్టడం గమనార్హం.

## పా.రంజిత్ తో సూర్య.. నెక్ట్స్ లెవెల్ ప్లానింగ్..!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం కరుప్పు పూర్తి చేశాడు. ఆర్ జె బాలాజీ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. ఈ సినిమా తర్వాత నెక్ట్స్ సినిమా వెంకీ అట్లూరి డైరెక్షన్ లో వస్తున్న విషయంలో తెలిసిందే. ఐతే సూర్య 48వ సినిమా ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. సూర్య 48వ సినిమాగా ఇది రాబోతుంది. సూర్య ఈ సినిమాను తన సొంత ప్రొడక్షన్ లో నిర్మించబోతున్నారు. సూర్య 48వ సినిమాను అగరం స్టూడియోస్ బ్యానర్ లో నిర్మిస్తున్నారు. సూర్య ఆ2డీ 2డి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు అగరం స్టూడియోస్ అంటూ మరో కొత్త ప్రొడక్షన్ స్టార్ట్ చేశారు. ఇక ఈ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ పా.రంజిత్ డైరెక్ట్ చేయనున్నాడు. సూర్య పా.రంజిత్ ఈ కాంబో కచ్చితంగా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు. పా రంజిత్ ప్రస్తుతం వెట్టువం సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతుంది. మరోపక్క సూర్య కూడా వెంకీ అట్లూరితో చేస్తున్న సినిమా త్వరలో ఫినిష్ చేయనున్నారు. ఈ సినిమాలు పూర్తయ్యాక పా రంజిత్ తో సినిమా ఉంటుందని తెలుస్తుంది. పా రంజిత్ డైరెక్షన్ లో సినిమాలన్నీ కూడా డిఫరెంట్ గా ఉంటాయి. విక్రం తో చేసిన తంగళాన్ సినిమా బజ్ బాగానే క్రియేట్ చేసినా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. ఐతే సూర్యతో మాత్రం ఈసారి చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నారని తెలుస్తుంది. సూర్య ఈ సినిమాను తన కొత్త బ్యానర్ లో చేయడం కూడా స్టోరీ మీద ఉన్న నమ్మకంతోనే అని తెలుస్తుంది. ఏది ఏమైనా పా రంజిత్, సూర్య కాంబో మాత్రం ఆడియన్స్ కి ఒక మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది అని ఆశిస్తున్నారు. కెరీర్ లో మంచి కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న సూర్య కంగువ, రెట్రో సినిమాలు వచ్చినా వర్క్ అవుట్ కాలేదు. ఐతే నెక్ట్స్ కరుప్పు, వెంకీ అట్లూరి సినిమాలతో మాత్రం టార్గెట్ రీచ్ అవుతాడని అంటున్నారు. మరి ఈ సినిమాలు సూర్యని నిజంగానే కంబ్యాక్ ఇచ్చేలా చేస్తాయా లేదా అన్నది చూడాలి. సూర్య కూడా ఆడియన్స్ ని మెప్పించే కథలతో రావాలని చూస్తున్నాడు. ఈమధ్య తన సినిమాల రిజల్ట్ పై పూర్తిగా నిరాశలో ఉన్న సూర్య రాబోతున్న సినిమాలతో తానేంటో ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు.

## పుత్తడిబొమ్మలా అందంగా ముస్తాబైన ఆషురెడ్డి.. ఫోటోలు వైరల్!



గ్లామర్ వలకబోయడం లోనే కాదు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను ఆకట్టుకోవడంలో కూడా ముందుంటుంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఆషురెడ్డి.తనఅందంతో.. వాక్చాతుర్యంతో అందరినీ అబ్బురపరిచే ఈ ముద్దుగుమ్మ.. అప్పుడప్పుడు సాంప్రదాయంగా కనిపించి అందరినీ అలరిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా బతుకమ్మ సెలబ్రేషన్స్ ఒకవైపు.. దేవీ నవరాత్రులు మరొకవైపు ఘనంగా జరుగుతుండగా.. ఈ సందర్భంగా పుత్తడి బొమ్మలా సాంప్రదాయంగా రెడీ అయ్యి అందరి చూపును తన వైపు తిప్పుకుంది.పట్టు పరికిణిలో కనిపించి అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె చాలా సాంప్రదాయంగా కనిపిస్తోంది. ఆషురెడ్డిని తొలిసారి ఇలా చూస్తున్నాం అంటూ ఆమె అభిమానులు సైతం ఆమె అందానికి మంత్రముగ్ధులవుతున్నారు. ఆషురెడ్డి ఒక షోలో భాగంగా సెలబ్రేషన్స్ చేసుకుంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది.. అందులో స్రవంతి చొక్కారపు కూడా చాలా అందంగా కనిపిస్తోందని చెప్పవచ్చు.. ముఖ్యంగా ఈ ఇద్దరు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను తమ అందంతో కట్టిపడేస్తున్నారు. ఆషురెడ్డి కెరియర్ విషయానికే వస్తే.. ఎక్కడో అమెరికాలో సాఫ్ట్వేర్ గా ఉద్యోగం చేసుకుంటూ కెరియర్ ను కొనసాగిస్తున్న ఈమె పవన్ కళ్యాణ్ కి డై హార్డ్ ఫ్యాన్ అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆయన కోసమే తాను ఉద్యోగం వదిలేసి వచ్చానని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పింది కూడా.. అలా ఉద్యోగం మానేసి ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. ఇక్కడే పలు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ మరింత పాపు లారిటీ అందుకుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com